
## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

**కొల్చారం, అక్టోబర్19 ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుడు తన వ్యవసాయం పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన బుధవారం తెల్లవారు జామున కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కొల్చారం ఏఎస్ఐ తారాసింగ్, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన మెట్టు లక్ష్మణ్ (30) వ్యవసాయం, కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడు. ఈ క్రమంలో సరిగ్గా పనులు దొరకకా ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో మంగళవారం రాత్రి భార్య కల్పనకు, మృతుడు లక్ష్మణ్‌కు చిన్న గొడవ జరిగింది. దీంతో మనస్థాపం చెందిన లక్ష్మణ్ బుధవారం తెల్లవారు జామున తన వ్యవసాయ పొలంలోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య కల్పన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తారాసింగ్ తెలిపారు. మృతుడికి నాలుగు సంవత్సరాల ఒక కూతురు ఉంది. భార్య కల్పన తొమ్మిది నెలల గర్భవతి. లక్ష్మణ్ మృతితో కోనాపూర్ విషాద ఛాయలు అలముకున్నాయి.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## 25న నుంచి స్వామి వారి ఆలయానికి ద్వారా బంధనం

**కొమురవెల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 25న ఉదయం 6 గంటలలోపు నిత్య ఆరాధనతో పాటు మహా నివేదన నిర్వహించి ఉదయం 6 గంటల నుంచి శ్రీ స్వామివారి ఆలయంతో పాటు శ్రీ ఎల్లమ్మ అమ్మవారి, శ్రీ పోచమ్మ అమ్మవారి, శ్రీ అంజనేయస్వామి ఆలయాలకు ద్వారా బంధనము చేయడం జరుగుతుందని అలయ సహాయ కార్యనిర్వహణాధికారి బుధవారం తెలిపారు. తిరిగి 25న సాయంత్రం గ్రహణానంతరం 7 గంటలకు అన్ని అలయాల ద్వారాలు తీసి మహా సంప్రోక్షణ, శ్రీ స్వామి వారు అమ్మ వార్లకు అభిషేకం, అలంకరణ, నివేదన హారతి నిర్వహించిన అనంతరం ద్వారాబంధనము చేయడం జరుగుతుందన్నారు. 25న అన్ని అర్జిత సేవలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. తిరిగి ఈనెల 26న యధావిధిగా సుప్రభాత సేవతో అన్ని అర్జిత సేవలు ప్రారంభించడం జరుగుతుందన్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న గిరిజన రైతులు

## పోడు భూముల సమస్యలు పరిష్కరించండి

**-అదనపు కలెక్టర్‌కు గిరిజన రైతుల వినతి**

**పాపన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌కు గిరిజన సంఘం నాయకులు గిరిజన రైతులతో కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బంజారా సేవాలాల్ సంఘం నాయకులు రమేష్ నాయక్, పూల్‌సింగ్, డఖ్యా తండా సర్పంచ్ హీరాలాల్, రాజు నాయక్, సురేష్, రమేశ్‌లు మాట్లాడుతూ పోడు భూముల సమస్య పరిష్కారానికి అటవీ శాఖ అధికారులు అన్ని గ్రామాలు కాకుండా కొన్ని గ్రామాలను మాత్రమే ఎంపిక చేసుకున్నట్లు ఆరోపించారు. భూములు లేని నిరుపేద గిరిజనులు పోడు భూములే ఆధారంగా జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. అన్ని గ్రామాల్లో పోడు భూముల సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని వినతి పత్రంలో వినతి చేశారు.

## జిల్లాలో సిటీ పోలీసు యాక్టు అమలు

**సీపీ ఎన్.శ్వేత**

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 20 నుంచి 27 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీసు యాక్ట అమలులో ఉంటుందని సీపీ ఎన్.శ్వేత బుధవారం తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వ హణకు ముందుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బందల పేరిట కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తడి తెచ్చిన బెదిరింపులకు గురి చేసిన చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు.

## సఖి కేంద్రాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



సఖీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న న్యాయమూర్తి

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని మహిళా ప్రాంగణంలోని సఖీ కేంద్రాన్ని న్యాయమూర్తి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జె హన్మంత్‌రావు కేంద్రాన్ని తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. కేంద్రం తీరు తెన్నులను కేంద్రం పర్యవేక్షకులతో అడిగి తెలుసుకున్నారు. సఖీ కేంద్రం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, పరిశుభ్రతతో ఆరోగ్యాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్రం బాధ్యులు ఉన్నారు.

## షీ-టీంను సద్వినియోగం చేసుకోవాలి

**-విద్యార్థినులతో ఇన్స్‌పెక్టర్ రమేశ్**



షీ-టీంపై అవగాహన కల్పిస్తున్న పట్టణ ఇన్స్‌పెక్టర్ రమేశ్

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మహిళల, విద్యార్థినుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న షీ-టీంలను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ఇన్స్‌పెక్టర్ రమేశ్ సూచించారు. బుధవారం పట్టణంలోని మహిళా జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థినులకు షీ-టీంపై రమేష్ అవగాహన కల్పించారు. పోకిరీలు, చీటర్లు, ఈవ్ టీజర్లతో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే 100కు డయల్ చేయాలని, క్షణాల్లో షీ-టీం బాధ్యులు చేరుకుని పోకిరీల ఆటలు కట్టిస్తారని గుర్తు చేశారు. విద్యార్థినులు బెరుకు లేకుండా విద్యాలయాలకు వెళ్లాలని సూచించారు. పోకిరీలు అడ్డొస్తున్నారని చదువులకు స్వస్తి పలకొద్దని, షీ-టీంలు మహిళలకు, విద్యార్థినులకు అందుబాటులో ఉంటారన్నారు.

## నాటు తుపాకి స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

**నర్సాపూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
ఒక వ్యక్తి వద్ద అక్రమంగా కలిగ ఉన్న నాటు తుపాకీని స్వాదీనం చేసుకొని ఆ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.బుదవారం ఎస్ఐ గంగరాజు విలేకరులతో మాట్లాడుతూ నర్సాపూర్ సమీపంలోని హన్మంతాపూర్ అటవీ ప్రాంతంలో ఒక వ్యక్తి నాటు తుపాకితో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అటవీ శాఖకు చెందిన సెక్షన్ అధికారి బాలేష్ అటవీ సిబ్బందితో కలిసి ఆ వ్యక్తిని పట్టుకొని తనకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ గంగరాజు తెలిపారు. ఆ వ్యక్తిని విచారించగా అతని పేరు బానోత్ గంగరామ్ (32) నివాసం లక్షాపూర్ తండా, గుమ్మడిదల మండలానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అతడిని పోలీసులు విచారించగా తన వద్ద లైసెన్స్ కలిగి ఉన్న తుపాకి లేదని పంట సంరక్షణకోసమే అడవి పందుల కోసం ఈ తుపాకిని వాడుతున్నట్లు విచారణలో తెలిపినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సంఘటన పై బానోత్ గంగరామ్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

**మన ఊరు మనబడి పనులు**

# ఆదర్శంగా ఉండాలి

**కలెక్టర్ అధికారులకు సూచన**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పేద పిల్లలకు సంపూర్ణ విద్యను అందించాలనే సదుద్దేశ్యంతో రూపొందించిన పథకమే మన ఊరు మన బడి అని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. కలె క్టరేట్‌లో బుధవారం సిద్దిపేట నియోజకవర్గంలోని మన ఊరు మన బడి పథకంలో ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఎంఈవోలు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎంఈఓలు, కాంట్రాక్టర్లు, నిర్మాణ ఏజెన్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు స్వంత జిల్లాలో చేపట్టిన మన ఊరు మన బడి పథకం పనులు రాష్ట్రానికే అదర్శంగా నిలిచేలా ఉండాలన్నారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

పాఠశాలలను ఎంపిడిఓలు, ఎం ఈఓలు పర్యవేక్షణ చేసి అన్ని పరిశీలించిన తర్వాత కలరింగ్ చేయడానికి రిపోర్టు చేయాలన్నారు. ఎన్అర్ఈజీఎస్, ఈజీఎస్ కింద చేస్తున్న మరుగుదొడ్లు, వంట గదులు, భోజనశాల పనులు పూర్తి చేసిన తర్వాత ప్రహారి గోడ, అదనపు తరగతి గదులు,సంపు లాంటి ఇతర ప్రాతిపదికన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మళ్లీ సమావేశంలోపు అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. సమాక్షా సమావేశంలో డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు. పనులు పూర్తి చేయాలన్నారు. 30 లక్షల కంటే ఎక్కువగా ఉన్న టెండర్ పనులు కాంట్రాక్టర్లు త్వరగా వేగంగా పూర్తి చేయాలన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీని పాఠశాలల్లో పర్యటించి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఏఈవోలు పర్యవేక్షణ చేసి సమన్వయంతో యుద్ద



వైకుంఠదామం పక్కనే అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

## అందని బిల్లులు..
## అంత్యక్రియలకు అడ్డంకులు

**-వైకుంఠధామం నిర్మించినా ప్రయోజనం శూన్యం**

**పాపన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** గ్రామాల్లో వైకుంఠ ధామాల నిర్మాణం పూర్తయినా పోయినోళ్లకు అంత్యక్రీయలు నిర్వహించే అవకాశం లేకుండా పోయింది. ప్రభుత్వం సదాశయంతో నిర్మాణ పనులు చేపట్టినా బిల్లులు చెల్లించకపోవడంతో ప్రభుత్వ ఆశయం నెరవేరని సంఘటన మండలంలోని కుర్తివాడ గ్రామంలో ఓట8ఉ చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... గ్రామంలో నిర్మించిన వైకుంఠధామానికి సంబంధించి బిల్లులను సంబంధిత కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం చెల్లించకపోవడంతో గ్రామంలో ఎవరూ తిరిగిరాని లోకాలకు చేరిపోయినా వైకుంఠ ధామంలో అంత్రకీయలు నిర్వహించేందుకు అడ్డుకుంటున్నట్లు గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన వ్యక్తులు మరణిస్తే వైకుంఠ ధామంలోనే నిర్మాణ ప్రాంతంలో కాకుండా పక్కన చితిపేర్చి శవానికి దహన సంస్కారాలు నిర్వహించుకోవాల్సి న దుస్థితి దాపురించిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. కుటుంబ సభ్యుడు కానరానిలోకాలకు చేరిపోయాడని ఏడవాలో, అంతక్రీయలు నిర్వహించుకునేందుకు అవకాశం లేదని బాధపడాలో తెలియిన అయోమయస్థితిలో గ్రామస్థులు కొట్టు మిట్టాడుతున్నట్లు తెలుస్తోంది. గ్రామంలో వైకుంఠధామం నిర్మాణం పనులు పూర్తయ్యాక ఇప్పటి వరకు పలువురు మరణించిన వైకుంఠ దామం పక్కనే చితపేర్చి అంతక్రీయలు నిర్వహించుకుంటున్నామని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సదరు కాంట్రాక్టర్‌కు బిల్లులు అందించి వైకుంఠ ధామం ఉపయోగంలోకి వచ్చేలా చూడాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## స్వచ్ఛ గజ్వేల్‌కు సహకరించాలి

**-ఎసిపి రమేష్**

**గజ్వేల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** క్లీన్ ఇండియా స్వచ్ఛ భారత్ పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలోని హంస హోమియోపతి వైద్య కళాశాల ఆసుపత్రి పరిశోధన కేంద్రం విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటగ్రేటెడ్ మార్కెట్‌లో వైద్య విద్యార్థులు ప్లాస్టిక్ కవర్లను, చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ గణేష్‌రెడ్డి, గజ్వేల్ ఎసిపి రమేష్, హంస ఆసుపత్రి డైరెక్టర్ ఉమేష్, డాక్టర్ పద్మజలు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు తడిచెత్త, పొడిచెత్త వేరు చేయాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదన్నారు. రానున్న రోజుల్లో గజ్వేల్‌ను ప్లాస్టిక్ రహిత గజ్వేల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎసిపి రమేష్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ వాడడం వల్ల క్యాన్సర్ లాంటి అనారోగ్య సమస్యలకు గురవుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ గజ్వేల్‌ను స్వచ్ఛ పట్టణానికి సహకరించాలని, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకునేవిధంగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాస్‌బాబు, కత్తి, డాక్టర్ సంతోష్‌కిరణ్, డాక్టర్ ఆర్.గౌతమ్‌తో పాటు విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న గజ్వేల్ ఎసిపి రమేష్

# 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**ఆటలపోటీల్లో విద్యార్థులతో పాటు యువత పాల్గొనాలి : సీపీ**

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** సమాజానికి శాంతియుత వాతావరణాన్ని అందించే క్రమంలో టెర్రరిస్టులు, మావోయిస్టులు, సంఘవ్యతిరేక శక్తులతో నిరంతరం పోరాడుతూ దేశవ్యాప్తంగా వీరమరణం పొందిన పోలీసు అమరవీరులను జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి యేటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వం(ఫ్లాగ్ డే) నిర్వహించుకోవడం జరుగుతుందని సీపీ శ్వేత తెలిపారు. బుధవారం అమె మాట్లాడుతూ అక్టోబర్ 21 నుంచి 31 వరకు జిల్లాలో పలు సామాజిక సేవ, పోలీసు విధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొనే వారు పోలీసు విధులకు సంబంధించిన వివిధ రకాల సేవలపై మూడు నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్, జిల్లా పోలీసు సిబ్బంది వివిధ సందర్భాలలో చేసిన చేస్తున్న సామాజిక, మానవీయ కోణంలోని విధులకు సంబంధించిన ఫోటోలు, పోలీసు ఇమేజ్ చాటే సహజమైన ఫోటోలో అందించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు. పోటీలలో గెలుపొందిన ముగ్గురికి బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలు, కార్యక్రమాలలో విద్యార్థులతో పాటు యువత, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## వరి ధాన్యం తూకంతో ఆదాయ,వ్యయాలు
## అంచనా వేయొచ్చు : సుధా



చిన్నశంకరంపేటలో ధాన్యం తూకం వేస్తున్న తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, జిల్లా గణాంకాల అధికారి సుధా

**చిన్నశంకరంపేట,అక్టోబర్ 19, ప్రభాతవార్త:** వరి దాన్యాం తూకం ద్వారా ఆదాయ వ్యయాలను తెలుసుకోవచ్చని జిల్లా గణాంకాల అదికారి సుధా, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు తెలిపారు. బుధవారం చిన్న శంకరంపేట పట్టణంలో శంకరయ్య పోలంలో 5.5మీటర్ల వరి పంటను కోసి దాన్యన్ని తూకం వేయించారు. దాన్యం తూకం వేయడం ద్వారా ఎకరాపోలానికి రైతుకు ఆదాయ, వ్యయాలను అంచనా వేయవచ్చని అన్నారు. ఇలా తూకం ప్రయోగం ద్వారా జిల్లా వ్యాప్తంగా వరి పంట సాగు విస్తీర్ణం, ఉ త్పత్తిని అంచనా వేయగలమని వారు తెలిపారు. కారక్రమంలో జిల్లా సహయ గణంకాల అధికారి సురేష్, మండల గణాంక అధికారి కృష్ణ, ఆర్ఐ శ్రీహరి, రెవెన్యూసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫైల్స్ వారంలోగా క్లియర్ చేయాలి

**జిల్లా కలెక్టర్ శరత్**

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని, ఆయా విభాగాలలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందికి ఉద్బోదించారు. కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ కార్యాలయ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా విభాగాలలో సిబ్బంది హాజరును పరిశీలించారు. విభాగాల వారీగా ఆయా సిబ్బంది చేస్తున్న పనులు, ఆయా సెక్షన్లలో పెండింగ్లో ఉన్న ఫైట్లు తదితరాలను ఆరా తీశారు. నోట్‌ఫైల్, కరెంట్ ఫైల్ అంటే ఏమిటీ, పిఆర్ రాస్తున్నారా, ఎన్ని ఫైల్స్ పెండింగ్లో ఉన్నాయి. పెండింగ్‌కు కారణాలు ఏంటి లాంటి వివరాలను ఆరా తీశారు. ప్రతి ఫైల్లో ఒకరి జీవితం ఉంటుందని, వాటిపై మీ స్థాయిలో యాక్షన్ తీసుకోవాలని చెప్పారు. ఏది చేసినా నిబంధనల మేరకు చేయాలని సూచించారు. యాక్షన్ ఓరియంటెడ్ ఫైళ్ళన్ని వారంలోగా క్లియర్ చేయాలని ఆదేశించారు. సెక్షన్స్ అన్నీ శుభ్రంగా ఉండాలన్నారు. టేబుల్స్‌పై ఫైళ్ళ బండల్స్ కనిపించరాదన్నారు. పనులు బాగా చేయాలని, ఏమి అవసరమున్న ఆ సదుపాయాలనను సమకూరుస్తామని తెలిపారు. టాయిలెట్స్ బాగున్నాయా, రన్నింగ్ వాటర్ వస్తుందా అని మహిళా సిబ్బంది అడిగారు. అన్ని బాగానే ఉన్నాయని కలెక్టర్‌కు తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఏ రోజు టపాల్స్ ఆరోజు చూసి సంబంధిత సెక్షన్స్‌కు పంపాలని ఏఓకు సూచించారు. అన్ని సెక్షన్స్‌లో ఉన్న వారంలోగా క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు సూచించారు. కలెక్టర్ వెంట డిఆర్ఓ రాధికారమణి, ఏఓ స్వర్ణలత ఉన్నారు.



కలెక్టరేట్ కార్యాలయం విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ శరత్

## గ్రామాల్లోని బెల్టు షాపులపై కలెక్టర్ స్పందించాలి

**-టిజిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్‌పాటిల్**

సదాశివపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త: సదాశివపేట పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్‌పాటిల్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతోంది. కొంత మంది ఎక్సైజ్ శాఖ అధికారులు లంచాలకు అలవాటు పడి బెల్టు షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇదే విషయాన్ని పలు మార్లు జిల్లా అధికారులకు తెలియజేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలో ఉన్న బెల్టు షాపులను శాశ్వతం తొలగించాలని, పచ్చటి గ్రామాల్లో ప్రశాంతత లోపించిందన్నారు. ప్రతి రోజు బెల్టు షాపుల వల్ల కొట్లాటలు, అసాంఘీక కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయన్నారు. జిల్లాలో బెల్టు షాపుల వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్న జిల్లాలో ఇంత మంది అధికారులు ఉన్న ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ఒక బాద్యతగా భావించి సత్వరమే క్షేత్ర స్థాయిలో బెట్టు షాపులను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వీరేష్, అనిల్, బ్రహ్మజి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిజిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బస్వరాజ్‌పాటిల్

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక కార్యక్రమంలో మానిసిక ప్రశాంతత, దైవభక్తి క్రమశిక్షణ అలవడతాయిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ పేర్కొన్నారు. బుధవారం తన ఛాంబర్లో శ్రీశ్రీశ్రీ దత్తగిరి మహారాజ్ శతజయంతి మహోత్సవములకు సంబంధించిన కరపత్రమును జిల్లా కలెక్టర్ శరత్ విడుదల చేశారు. ఈ సందర్భంగా బర్ధిపూర్ ఆశ్రమ స్వామీజీ అవదూత గిరి మహారాజ్ మాట్లాడుతూ శతజయంతి మహోత్సవాలు 30 నవంబర్, 2022 నుండి మార్చి 9, 2023 వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు. శ్రీ దత్తాత్రేయ జయంతో మహోత్సవాలు 2 డిసెంబర్, 2022 నుండి డిసెంబర్ 10 వరకు జరుగుతాయని తెలిపారు. శత జయంతి మహోత్సవాలలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్ట ర్ వీరారెడ్డి, అవధూత గిరి మహారాజ్ పాల్గొన్నారు.



దత్తగిరి మహారాజ్ శతజయంతి మహోత్సవాల కరపత్రాలను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ శరత్, జెసి వీరారెడ్డి, అవధూత గిరి మహారాజ్‌లు

# చెత్తను వర్మికంపోస్టు ఎరువుగా మార్చండి

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న


మాట్లాడుతున్న రజితవెంకన్న

**హుస్నాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త**

తమ ఇంటివద్ద తయారవుతున్న తడి పొడి చెత్తను వేరుచేసి తడి చెత్తను వర్మికంపోస్టుగా ఎరువును తయారుచేసుకుని మొక్కలను వినియోగించుకునేలా విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛత గురించి తల్లిదండ్రులకు వివరించాలని, పొడి చెత్తను ఇంటినుండి తరలించేందుకు వచ్చిన పారిశుధ్య సిబ్బందికి అందచేయాలన్నారు. ఇళ్లల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, కొంకటి నళినిరవి, బొజ్జ హరీష్, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కో ఆప్షన్ సభ్యులు ఎండి అయూబ్, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, ఎస్ఐ నాగరాజు,మున్సిపల్ అధికారులు జాలిగం శంకర్, రవికుమార్, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య పాల్గొన్నారు.

**రెండవ వార్డులో...**

పట్టణంలోని రెండవ వార్డులో కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ ఆధ్వర్యంలో ప్రజలకు తడిపొడి చెత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడిపొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించి పట్టణ శుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమ ంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డు ఆఫీసర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**పారిశుధ్య కార్మికులకు సహకరించాలి...**

పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలు పారిశుధ్య కార్మికులకు సహకరించాలని కౌన్సిలర్ వాల సుప్రజ నవీన్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని 20వ వార్డులో కౌన్సిలర్ సుప్రజ నవీన్‌రావు ఆధ్వర్యంలో ప్రజలకు తడి పొడి చెత్తలపై అవగాహన కల్పించారు. తడి చెత్తతో మహిళలు ఇళ్లలోనే కంపోస్టు ఎరువు తయారు చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవి కుమార్, స్పెషల్ ఆఫీసర్ సంపత్, జవాన్ గడిపె సారయ్య, రమేష్, సాగర్, ప్రజలు పాల్గొన్నారు.


పత్తి పంటను పరిశీలిస్తున్న దృశ్యం

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**తొగుట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో తోర్నాల వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సరిత, శ్రీదేవి, వ్యవసాయాధికారి మోహన్ పత్తి, వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు వారు పలు సూచనలు చేశారు. అధిక వర్షాల నేపథ్యంలో రైతులు చేనులో నిలిచిన నీటిని బయటకు వెళ్లే విధంగా చేయాలన్నారు. పత్తి పంటలో కాయకుళ్లు తెగలు కనిపించినచో కాపర్ అక్సీక్లోరైడ్ మందు లీటర్ నీటికి 3 గ్రాములు కలిపి మొక్కలు బాగా తడిసె విధంగా స్ప్రే చేయాలన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు కనిపించినచో ఇమమేకటిన్ బెంజోయెట్ అనే మందు 80 గ్రా॥ ఎకరాకు స్ప్రే చేయాలన్నారు. వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరన్త్రానిప్రోల్ 60 గ్రాములు ఎకరాకు,అకుముడత పురుగు నివారణకు క్లోరోపిరిఫోస్ 2.5 మీ. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. క్షేత్ర సందర్శనలో రైతులు గొట్టం యాదగిరి, అశోక్‌రెడ్డి, కనకరాజు, విస్తరణ అధికారి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలకు తరలిన గౌడసంఘం నాయకులు


మహాసభలకు తరలిన గౌడసంఘం నాయకులు

**హుస్నాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** బుధవారం యాదగిరిగుట్టలో నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు హుస్నాబాద్ మండలం నుంచి సంఘం మండల అధ్యక్షుడు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున తరలివెళ్లారు. మహాసభలకు తరలిన వారిలో నాయకులు పూదరి రవీందర్‌గౌడ్, లక్ష్మన్‌గౌడ్, అంజయ్యగౌడ్, పూదరి రాజు, మల్లయ్య, కొమురయ్య, పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ఉన్నారు.

## కొండపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు

-రూ.7.52 లక్షల ఆదాయం


హుండీ లెక్కింపును పరిశీలిస్తున్న ఈఓ, చైర్మన్ తదితరులు

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీకొండపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపును బుధవారం ఈఓ మోహన్‌రెడ్డి, చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ భక్తులు అమ్మవారికి 3 నెలల 24 రోజుల కాలంలో సమర్పించిన హుండీని లెక్కించడం జరిగిందని, ఇందులో రూ.7 లక్షల 52వేల 505 ఆదాయం సమకూరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రజితరమేష్, ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ సూపరింటెండెంట్ శివరాజ్, సిబ్బంది మల్లికార్జున్‌రెడ్డి, శ్యామ్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, ఆలయ డైరెక్టర్లు ఆర్‌కె. శ్రీనివాస్, దాచారం కనకయ్య, రాంచంద్రారెడ్డి, భూపతిరెడ్డి, ముక్కెర గీత, నాగరాజు, అర్చకులు కొండయ్య, లక్ష్మణ్, గోవర్ధన్, తిరుపతి, అయిలయ్య, కృష్ణమూర్తి, ఆలయ సిబ్బంది శ్రీను, చందు, అంజయ్య, సుధాకర్, సంజీవులు, పోలీస్ సిబ్బంది ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ : ఎంపిపి


పాములపర్తిలో సిసి రోడ్డుపనులను ప్రారంభిస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

**మర్కుక్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ ప్రభుత్వం పాలనలో అన్ని గ్రామాలకు మహర్దశ వచ్చిందని ఎంపిపి పాండుగౌడ్ తెలిపారు. పాములపర్తి గ్రామంలో జెడ్‌పిటిసి నిధులు రూ.4 లక్షల వ్యయంతో బుధవారం సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు. జిల్లాలోనే మర్కుక్ మండలం కోట్ల రూపాయల అభివృద్ధితో ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గణేష్, ప్రభాకర్, నాయకులు నరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చెక్కల రాములు, జుట్టు సుధాకర్, ఎస్ఎంసి చైర్మన్ మల్లేశం, మేర వెంకటేశం, ఏడెల్లి మల్లేశం, శ్రీనివాస్, తలకొక్కుల ప్రభాకర్, ఉప్పరి యాదగిరి, శ్రీకాంత్, సంపత్‌రెడ్డి, బాలస్వామి, మల్లేశం పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన టిఆర్ఎస్ నేతలు

**ములుగు, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** ములుగు మండలం బహిలంపూర్ (ఆర్అండ్ఆర్) కాలనీకి చెందిన కొందరు టిఆర్ఎస్ కార్యకర్తలు ఇటీవల హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరగా వారు తిరిగి బుధవారం ములుగు మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు దుంబాల లింగారెడ్డి ఆధ్వర్యంలో సొంత గూటికి చేరుకున్నారు. వారికి తెరాస కండువాలు కప్పి ములుగు పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ బిజెపి నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ తెరాస కార్యకర్తలను మభ్యపెట్టి బిజెపి పార్టీలోకి లాక్కెల్లడం సరికాదని హెచ్చరించారు. రాష్ట్రంలో తెరాస పార్టీని ఎదుర్కొనే శక్తి ఏ పార్టీకి లేదని, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆశీర్వాదంతో పార్టీ ముందుకు వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, నాగులు, గోపాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


బిజెపి నుండి సొంతగూటికి చేరుకున్న తెరాస కార్యకర్తలు


సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**అక్కన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త :** మండలంలోని అంతకపేట గ్రామంలో 1986వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు బుధవారం కట్కూర్ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసెంబర్‌లో సమ్మేళనం నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు అంతా కలసి చదువుకున్న పాఠశాలలో సమేవేశానికి ఒకరోజు ముందు హెల్త్ క్యాంపు నిర్వహించ దానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

డీసీసీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు సూర్యవర్మ



మునుగోడు ఎన్నికల ప్రచారంలో డాక్టర్ సూర్యచంద్రవర్మ

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరగడంతోపాటు అభివృద్ధి సాధ్యమవుతుందని డీసీసీ ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ అన్నారు. నల్గొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా బుధవారం సిద్దిపేట నుంచి పార్టీ శ్రేణులతో తరలివెళ్లి పెద్దకొండూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంతో ఎదిరిచూస్తున్నారని తెలిపారు. మునుగోడు ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతూ ఇవ్వడానికి ప్రతి ఒక్కరూ ముందుకు వస్తున్నారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక గెలుపే రేపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నాంది పలుకుతుందన్నారు. టిఆర్ఎస్, బిజెపి డబ్బు సంచులకు మునుగోడు ప్రజలు అమ్ముడుపోరని తెలిపారు.ఆయన వెంట పార్టీ శ్రేణులు ఉన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

**రాయపోల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** మునుగోడు ఉపఎన్నికలలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా బిజెపినాయకులు బుధవారం నారాయణరావుపూర్ మండలం చిమిర్యాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మునుగోడు ఉప ఎన్నికలలో రాజగోపాల్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజాగౌడ్, బాలేష్‌గౌడ్, వెంకట్‌గౌడ్, నరేష్‌గౌడ్, చందు, బాలరాజు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన టిఆర్ఎస్ వార్డు సభ్యులు


బీజేపీలో చేరుతున్న వార్డు సభ్యులు రాములు

**పెద్దశంకరంపేట, అక్టోబర్19 ప్రభాతవార్త:** మండలపరిధిలోని జి.వెంకటాపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఒకటవ వార్డు సభ్యులు మచుకూరి రాములు బుధవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్ల ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. మునుగోడు నియోజకవర్గంలో కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి రాములకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాలలో బీజేపీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామకృష్ణ, దమ్ము సాయిలు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**పెద్దశంకరంపేట, అక్టోబర్19 ప్రభాతవార్త:** మండలంలో ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాధికారి రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, మండల పరిధిలోని కోలపల్లి ప్రాథమిక పాఠశాలలను ఈ సందర్భంగా ఆయన తనిఖీ చేశారు. పాఠశాలల్లో అమలవుతున్న మౌలిక భాషా, గణిత సామర్థ్యాల సాధనపై, తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కోలపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు బోధిస్తున్న మోడల్ లెసన్‌ను ఆయన విన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈయన వెంట సెక్టోరియల్ అధికారి సుభాష్ జాదవ్ ఉన్నారు.


విద్యా బోధనను పరిశీలిస్తున్న జిల్లా విద్యాధికారి రమేష్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు

## పారిశుధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిది

మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రోడ్లన్నీ ఇంత అందంగా కనిపిస్తున్నాయంటే కారణం పారిశుధ్య కార్మికుల శ్రమే అని పట్టణ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో బుధవారం డాక్టర్ శాంతి మున్సిపల్ పారిశుధ్యకార్మికులకు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టడంలో పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా లాక్‌డౌన్ సమయంలో పారిశుధ్య కార్మికులు రోడ్లను, మురికి నీటి కాలువలను ప్రతి రోజు శుభ్రం చేయడంతో పాటు ఇంటింటా బ్లీచింగ్ పౌడర్, శానిటేషన్ పనులు నిర్వహించారని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎప్పుడు మరిచిపోలేమన్నారు. పట్టణంలో తడి, పొడి, హానికరమైన చెత్తను వేర్వేరుగా చేసి తీసుకరావడంలో కార్మికుల పాత్ర చాల గొప్పదన్నారు. మంత్రి హరీష్‌రావు ప్రత్యేక కృషితో సిద్దిపేట మున్సిపాలిటీకి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చాయన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను తాను మంత్రి హరీష్‌రావు కుటుంబ సభ్యుల్లా చూసుకుంటమన్నారు. సిద్దిపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు. కమిషనర్ రవీందర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు బండ్ల వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఏసిపి ఫణీందర్


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ ఫణీందర్

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** తోపుడు బండ్ల వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ ఫణీందర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో బుధవారం తోపుడు బండ్లు, ఇతర బండ్లు రోడ్డుపైన పెట్టుకొని ట్రాఫిక్ అంతరాయం కలిగించొద్దని ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని వ్యాపారులకు, యజమానులకు ట్రాఫిక్ సీఐ రామకృష్ణతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్, గాంధీ రోడ్డులలో ఇతరులకు ఇబ్బందికలగకుండా వ్యాపారులు చూసుకోవాలన్నారు. పట్టణంలోని వ్యాపారులు వాహనాలను రోడ్లపై అడ్డదిడ్డంగా పెట్టకుండా క్రమశిక్షణగా పెట్టుకొని వ్యాపారులు చేసుకోవాలన్నారు. వ్యాపారులు సైతం ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు రోడ్డుపై బండ్లు పెట్టి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బాటసారులు, వాహనచోదకులు, తోపుడు బండ్ల వ్యాపారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. అవగాహన సదస్సులో ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి : ఐకెపి డిపిఎం

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** మహిళలు బ్యాంకు రుణాలను తీసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఐకేపీ డీపీఎం మోహన్ అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని స్త్రీశక్తి భవనంలో మండల మహిళా సమైక్య సాధారణ సర్వ సభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆహార అభివృద్ధి యూనిట్లు నెలకొల్పి జీవనోపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలన్నారు. మహిళలు న్యూ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని పారిశ్రామిక ప్రగతి దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ మార్కెటింగ్ డీపీఎం ప్రకాష్, ఐకేపీ ఏపీఎం గోపాల్, సీసీలు నిరంజన్, యోహాన్ లక్ష్మణ్, సునీత, సాయిరెడ్డి, స్వరూప, మహిళా సంఘాల బాధ్యులు పౌజియా, మమత, అనిత పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐకేపీ డీపీఎం మోహన్

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**హుస్నాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ పట్టణంలోని కరీంనగర్ రోడ్డు సబ్‌స్టేషన్ వద్ద బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ కథనం ప్రకారం మృతుడు ఆటో డ్రైవర్ దండుగుల ఐలయ్య(60) హుస్నాబాద్ నుండి మహ్మదాపూర్ గ్రామానికి వెల్తుండగా ఆటోను వెనకాల నుండి స్విఫ్ట్ డిజైర్ వాహనం నం టిఎస్ 07 హెచ్‌జె 9497 గల వాహణంలో హుస్నాబాద్ పట్టనానికి చెందిప వరికోలు నవీన్ అజాగ్రత్తగా అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ ఐలయ్యతో సహ ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని,ఐలయ్య పరిస్థితి విషమించడంతో వైద్యులు ఐలయ్యను ఎంజిఎంకు తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయినట్లు తెలిపారు.మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.


వ్యవసాయ క్షేత్రంలో ప్రచారం చేస్తున్న ఎంపిపి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్

## పత్తి చేనులో ఎంపిపి ప్రచారం

**మర్కుక్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా మర్కుక్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు పాండుగౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజులు మునుగోడు నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి కెసిఆర్ ఇన్‌ఛార్జి గ్రామమైన లెంకలపల్లిలో పత్తి చేనులో కూలీలను టిఆంఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. లెంకలపల్లి లో రైతులు, కూలీలు, ప్రజలు టిఆర్ఎస్‌వైపే మొగ్గ చూపుతున్నారని తెలిపారు.

## 19వ వార్డులో పర్యటించిన గడా అధికారి


గడా అధికారికి సమస్యలను వివరిస్తున్న గుంటుకు రాజు

**గజ్వేల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి బుధవారం మున్సిపల్ కమిషనర్ గణేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ జకియొద్దీన్‌లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ గుంటుకు శిరీషరాజు వార్డులో ఉన్న సమస్యలను గడా అధికారి దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని త్వరలో సిసి రోడ్లు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ముత్యంరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో వందకోట్లతో అండర్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని త్వరలో పూర్తవుతాయని, యుజిడి పనులు పూర్తి కాగానే గల్లి గల్లీకి సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

**అక్కన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని కపూర్‌నాయక్ తండాలో బుధవారం పశువైద్యాధికారి విజయ్‌భార్గవ్ ఆధ్వర్యంలో పశువులకు వ్యాధి నిరోదక టీకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్ హాజరై మాట్లాడుతూ పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉండేందుకు ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు.రైతులు తమ పశువులకు టీకాలు వేపించి వ్యాదుల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాము,నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**హుస్నాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మెన్ నల్లా రాంచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కర్నాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. అధ్యాపకులు వరోదిని, రవీందర్, సదానందం, లక్ష్మయ్య, కవిత,సంపత్, కవిత, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ప్రచారం

**గజ్వేల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మితో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్‌కు మంచి స్పందన ఉందని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ అభివృద్ధి చెందిందని, ఎన్నో సంవత్సరాలుగా నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో సతమతం అయ్యేదని, మిషన్ భగీరథ గోదావరి నీటితో ప్రతి ఇంటికి తాగునీరు అందించారన్నారు. కెసిఆర్ మా పాలిట దేవుడు అని, మా ఓటు కారు గుర్తుకే అని ముక్త కంఠంతో ఓటర్లు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

**ఊడెం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో...**

ఉమ్మడి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి,నాయకుడు ఊడెం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఊడెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. సిఎం కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలే మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాయన్నారు. ఆయన వెంట గజ్వేల్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

## విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** మండలంలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి బండి అఖిల్ ఇటీవల కళాశాలకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవస్వామి, సిబ్బంది బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్ఎస్ రాజు, చంద్రశేఖర్, రజిని, ఎల్లాగౌడ్, సత్యనారాయణ, రాణి, విద్యాసాగర్, సదాశివ, రాజేందర్, దేవరాజ్, వెంకటముత్యం, వాల్యా, స్వామి, రమేష్, మమత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri. PENDLA NAVEEN KUMAR S/o RAMULU,** aged about 33 years, Occ: Agriculture, R/o Madur Village, Shamkarampet (R) Mandal, Medak District, Telangana State., has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. PENDLA NAVEEN KUMAR** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part and Parcel of Dismantle House Bearing No.3-66, (Now in the Shape of Open Place), in Gramakantam, admeasuring 168 Sq.yds., or 140.46 Sq.mts., Situated at Block No.3, Madur Village & Grampanchayath, Shamkarampet (R) Mandal, Medak District, Regn. Sub-Dist: Ramayampet, Regn. Dist: Medak at Sangareddy, Telangana State and bounded by: North: House of Arkela of Arkela Laxman, South: Main Road, East: House of Chakali Sailu & Bazaru, West: House of Chinthakindi Laxamaiah.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. Cell: **9346666438**



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు

## మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం

### పార్టీ అధ్యక్షులు మల్లన్న

**సంగారెడ్డి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** మునుగోడులో టిఆర్ఎస్ విజయం ఖాయమని సదాశివపేట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన పథకాలే గెలిపిస్తాయన్నారు. మంగళవారం మునుగోడులో ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ చింతా ప్రభాకర్ అధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ ఇంచార్జిగా ఉన్నటువంటి మార్కండేయనగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన కారు గుర్తు గెలవడం ఖాయమన్నారు. ఓటర్లు తప్పకుండా కారు గుర్తుకే ఓటు వేస్తారని, ఇన్ని పథకాలు రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సిఎం కేసిఆర్‌ను గుండెల్లో పెట్టుకుని చూస్తున్నారని, ఎవరిని కదిల్చిన దేశములోనే పేద ప్రజలకు అందిస్తున్న సిఎం కేసిఆర్ కాబట్టి కేసిఆర్ ప్రకటించిన అభ్యర్థి కూసుగుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎంపిటిసి బేగరి సుధాకర్, చిన్న, భాస్కర్, శ్రీనివాస్, బాలకిషన్, నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ సర్వేక్షన్‌పై అవగాహన



స్వచ్ఛ్ సర్వేక్షన్‌పై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రోజా

**జిన్నారం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా భవనంలో బుధవారం స్వచ్ఛ్ సర్వేక్షన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ చైర్మన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆర్‌పి, డ్వాక్రా మహిళలకు, స్థానికులకు తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్‌కుమార్, పర్యావరణ అధికారి సాయి కిరణ్‌రెడ్డి, మెప్మా ఆర్‌పిలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మహిళలకు దీపావళి కానుకగా చీరల పంపిణీ



పిహెచ్‌సి బాధ్యులకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం


**జిన్నారం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** కరోనా సమయంలో ప్రజలకు సేవలు అందించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాధ్యులకు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన జిన్నారంలో దీపావళి కానుకగా చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. మహమ్మారి కరోనాతో దడదడలాడుతున్న తరుణంలో ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేసిన పిహెచ్‌సి వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది చేసిన కృషికి ప్రతిఫలంగా ఎన్ఎంఆర్ యువసేన చీరల పంపిణికి పూనుకుంది. కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన నాయకులు కావాలి శేఖర్, నీలం సత్యనారాయణ, పుట్టి వీరాస్వామి, పుట్టి భాస్కర్, దోమడుగు శంకర్, నీలం వెంకటేశం, మున్ని నర్సింహా, అంబటి కృష్ణ,నీలంరాము, సాయిరెడ్డి, మేధరి రాంచందర్, సుకంర బోయిన మహేష్, పూజారి రాజు, వీరబోయిన సాయికుమార్, కర్రె నాగరాజు, బోగురు బాలేష్, పూజారి శ్రీను, ఉప్పరి వెంకటేశ్, జింకల అనీల్ పాల్గొన్నారు.

## ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన సాగాలన్న లక్ష్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మన ఊరు మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని మండలంలోని గంగారం తండా సర్పంచ్ సురేష్ పేర్కొన్నారు. బుధవారం గ్రామంలోని పాఠశాలకు ప్రహారిగోడ నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, సతీస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాజన్న సంక్షేమ పాలన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీతోనే సాధ్యం

### నియోజక వర్గ కోఆర్డినేటర్ గౌరిగారి ఆగమయ్య



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గౌరిగారి ఆగమయ్య

**మెదక్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** రాజన్న సంక్షేమ పాలన మళ్లీ రావాలంటే వైఎస్ఆర్ తెలంగాణ పార్టీతోనే సాధ్యమని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నర్సాపూర్ నియోజక వర్గ కోఆర్డినేటర్ గౌరిగారి ఆగమయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన నర్సాపూర్‌లో మాట్లాడుతూ ఆనాటి రాజన్న రాజ్యం రావాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిళా స్థాపించిన వైఎస్సార్ తెలంగాణ పార్టీతో నే అది సాధ్యమవుతుందన్నారు. ఈ మేరకు నర్సాపూర్ నియోజక వర్గంలోని హత్నూర, నర్సాపూరన తదిర మండలాలోని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలనుండి వైఎస్సార్ తెలంగాణ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు బాస్కర్, లక్ష్మి నారాయణ, శ్రీను, సత్యనారాయణ, సంగమేశ్వరవర్మ, రాజు, పాండు, నిరంజన్, చంద్రశేఖర్, అంజయ్య, సామేల్, సత్యనారాయణ వైఎస్సార్ తెలంగానా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎడ్యుకేషన్ ఫర్‌ఆల్ కార్యక్రమం ప్రారంభం

టెస్ట్ ప్రిపరేటరీ సేవలలో అగ్రగామి సంస్థ ఆకాష్ బైజూస్ తమ ఎడ్యుకేషన్ ఫర్‌ఆల్ కార్యక్రమం ద్వారా ఉచితంగా నీట్, జెఈఈ కోచింగ్ అందించేందుకు ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా 9వ తరగతి నుంచి 12వ తరగతి చదు వుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు, బాలికలు లబ్ధిపొందవచ్చు. ఈ విద్యార్థుల ఎంపిక కోసం అంతి శీర్షికన ఓ పరీక్షను నవంబర్ 5-13 తేదీలలో దేశ వ్యాప్తంగా 285 కేంద్రాలలో ఆన్‌లైన్‌లో నిర్వహించబోతుంది. ఈ పరీక్షలలో మెరుగైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందించనున్నామని ఆకాస్ బైజూస్ స్థానిక ప్రతినిధులు వెల్లడించారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం : ఎమ్మెల్యే

**జిన్నారం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మండలంలోని కాజిపల్లి, వావిలాల, జంగంపేట, జిన్నారం, ఊట్ల, రాళ్లకత్వ, శివానగర్, అండూర్ గ్రామాల్లో 4కోట్ల 79 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, మహిళా భవనం నిర్మాణాలకు భూమి పూజలు చేసి పనులకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరువు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం పనులు చేపడుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపిపి అధ్యక్షులు రవీందర్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్, నాయకులు వెంకటేశ్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు చిట్ల సత్యనారాయణ, రమా మల్లేశ్, సుశాంత, నవనీతరెడ్డి, ఆంజనేయులు, ఖదీర్, లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు, పంచాయితీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలు శుభ్రం.. అవగాహన



ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రంచేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** క్లిన్ ఇండియా కంపెంగ్ 2.0 లో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల అయిన వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బుధవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి సంగారెడ్డి, పాత బస్టాండ్ పరిసరా ప్రాంతాలోని ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి ఆ ప్రాంతాలను శుభ్రం చేసి పరిసర ప్రాంతాలలోని ప్రజలకు ప్లాస్టిక్ వ్యర్థాలపైన అవగాహన కల్పించడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గెజిటెడ్ అసోయేషన్ అధ్యక్షుడు డాక్టర్ డి వైద్యనాథ్, రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షుడు డాక్టర్ కూన వేణు పాల్గొని సామాజిక సేవపైన అవగాహన కల్పిస్తూ, ప్లాస్టిక్ వ్యర్థాలవలన కలిగే అనర్థాలను, మూగ జీవులు ప్లాస్టిక్ తినడం వలన వచ్చే వ్యాధులు, అంటూవ్యాధులపైన అవగాహన, భూమి సారాన్ని పెంచే సూచనలను అందిస్తూ ప్రజలకు, విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస్ కుమార్ పాల్గొని విద్యార్థులకు సామాజిక కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొని, వాటిపై అవగాహన కల్పించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి రమేశ్, డి పద్మ, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## బోర్పట్లలో బస్తీ బాట కార్యక్రమం



బస్తీబాట కార్యక్రమం నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు

**సంగారెడ్డి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** బీజేపీ ఎస్సీ మోర్చా అశ్వంత్ ఆధ్వర్యంలో హత్నూర మండలం బోర్పట్ల గ్రామం ఎస్సీ వాడలో బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రతి కుటుంబాన్ని కలిపి కేసీఆర్ ప్రభుత్వం దళితులను దగా చేస్తున్న విధానాన్ని కరపత్రం ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా బీజేపీ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి బీజేపీ ప్రభుత్వం దళితులకు అండగా ఉంటుందని, అంబేద్కర్ ఆశయసాధనకు బీజేపీ తో సాధ్యం అని, ఎస్సీ వర్గానికి చెందిన మాజీ దళిత రాష్ట్రపతి రాంనాథ్ కొవింద్ ను బీజేపీ ప్రభుత్వమే ఎన్నుకుందని పేర్కొన్నారు. అలాగే బీజేపీ ప్రస్తుత కేంద్ర క్యాబినెట్‌లో 12 మంది ఎస్సీ మంత్రులు ఉన్నారని వివరించారు. బస్తి బాటలో బీజేపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, మహేందర్, అబ్దుల్ వహిద్, నర్సాపూర్ బీజేపీ నాయకలు వల్దాస్ మల్లేష్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిట్ల మహేష్, బీజేపీ హత్నూర మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్, శ్రీశైలం, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు వరిగుంతమ్ శషంకర్, కమలాకర్, బీజేవైఎం అంసెబ్లీ కన్వీనర్ నిఖిల్ గౌడ్, నవీన్, ముత్యాల చంద్ర గౌడ్, ప్రవీణ్ గౌడ్, కుమార్, బాలాజీ, పోచయ్య, నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న ఉచిత గుండె వైద్య శిబిరం

**మునిపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మునిపల్లి చౌరస్తాలోగల శ్రీ సాయి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ, ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని మునిపల్లి చౌరస్తాలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సంతోష్ రాథోడ్ బుధవారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ శిబిరాన్ని మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో కన్సల్టెంట్ ఇంటర్‌వెన్షనల్ కార్డియోలజిస్ట్ డాక్టర్ భరత్‌రెడ్డి తో చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, హార్ట్‌రేట్, ఆర్‌బిఎస్, ఎస్‌పిఓ-2, ఈసిజి (డాక్టర్ సలహా మేరకు ) పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ మేనేజర్ పన్యాల కుమార్ యాదవ్ తెలిపారు. మండలంలో గుండె జబ్బుతో బాధ పడుతున్న వారందరూ విధిగా హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భారత్ జోడో యాత్ర మెదక్ జిల్లా రూట్ మ్యాప్‌ను పరిశీలించిన మాణిక్యం ఠాగూర్

**రామచంద్రాపురం అక్టోబర్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కొనసాగనున్న సందర్భంగా మెదక్ జిల్లా రూట్ మ్యాప్‌ను ఏఐసీసీ ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్ బుధవారం పరిశీలించడం జరిగింది. మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్‌లతో కలిసి మాణిక్యం ఠాగూర్ బీహెచ్ఈఎల్ నుండి పటాన్‌చెరు మీదుగా రుద్రారం గ్రామం వరకు రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఇంఛార్జ్ బలరాం నాయక్, డీసీసీ అధ్యక్షులు నిర్మలజగ్గారెడ్డి, గాలి అనిల్‌కుమార్, సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఏఐసీసీ ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్



సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు వినతి సమర్పించిన సిపిఐ నాయకులు

## ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

**సంగారెడ్డి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు సిపిఐ నాయకులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.తాజోద్దీన్ మాట్లాడుతూ పట్టణంలోని శాస్త్రీరోడ్డు, సుభాష్‌రోడ్డు, శాంతి హస్పటల్, స్థానిక బస్టాండ్ ముందు వాహనాలను అడ్డగోలుగా నిలపడంతో విపరీతంగా ట్రాఫిక్ పెరిగిపోయి ప్రజలకు, ద్విచక్ర వాహనదారులకు, పాదచారుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. మరోపక్క మిషన్ భగీరథ కార్యక్రమంలో రోడ్ల ఇరువైపులా త్రవ్వడంతో రోడ్లన్ని ఇరుకుగా అయ్యాయి. దీనికి తోడు కార్లు, ట్రాక్టర్లు, బైకులు ఇష్టానుసారంగా రోడ్డుపై అడ్డగోలుగా నిలవడంతో ట్రాఫిక్ జామ్ అయి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని కాబట్టి ఇన్‌స్పెక్టర్ కాస్త చొరవ తీసుకుని ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సిహెచ్ శంకరప్ప, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎండి.ముస్తఫా, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తొలి మొట్టుతో విద్యార్థుల సామర్థ్యాలపై పట్టు

### -జిల్లా విద్యాధికారి రమేష్



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న డిఇఒ రమేష్

**పాపన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తొలి మెట్టు కార్యక్రమం విద్యార్థులకు సామర్థ్యాలపై పట్టు దొరుకుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలను డిఇఒ రమేష్ సందర్శించి తొలి మెట్టు కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఒ రమేశ్ మాట్లాడుతూ తొలిమెట్టు నోడలన అధికారులు కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి స్థాయికి తగ్గ సామర్థ్యాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డ్సుకు సరైన వివరాలు నమోదు చేయాలి

### అదనపు కలెక్టర్ రాజర్షి షా

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** జాతీయ పంచాయతీ అవార్డ్స్ పోటీలకు జిల్లాలోని గ్రామపంచాయతీలు ఎలాంటి తప్పులు దొర్లకుండా సరైన వివరాలను నమోదు చేయాలని అదను కలెక్టర్ రాజర్షి షా ఎంపీడీవోలకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో "నేషనల్ పంచాయతీ" అవార్డ్స్ విషయంపై సంగారెడ్డి, జహీరాబాద్, మొగుడంపల్లి, కల్హేర్, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీలతో అనదపు కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 కేటగిరీలలో అవార్డులను ఎంపిక చేయడం జరుగుతుందని, అవార్డుల కోసం నిర్దేశించిన ఆయా అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సరిగ్గా నమోదు చేయాలని సూచించారు. ఏ విధంగా చేయాలన్నా విషయమై అవగాహన కల్పించారు. అసమగ్ర సమాచారం, అసంపూర్త వివరాలు పూరించరాదన్నారు. ఆయా వివరాలను పూర్తి రికార్డులతో ధ్రువీకరించుకుని పూరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్, సంబంధిత అనుబంధ శాఖల అధికారులు, డిఎల్‌పిఓలు, నాలుగు మండలాల ఎంపీఓలు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విఠల్‌రెడ్డి వర్ధంతి

**సంగారెడ్డి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** స్వర్గీయ విఠల్‌రెడ్డి 11వ వర్ధంతిని గుమ్మడిదల సిపిఐ మండల పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు బొంతపల్లి గ్రామంలో ఘనంగా నిర్వంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ విఠల్‌రెడ్డి కుమార్తె కవితనిరంజన్‌రెడ్డి పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరవధికంగా పలుమార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రతి పేదవారి గుండెల్లో గుడుకట్టుకున్న వ్యక్తి అని ప్రతి పేదవారి పక్షాన నిలబడి ప్రభుత్వంతో పోరాడిని గొప్ప ఔన్నత్యం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. భావితరాల రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, సత్యనారాయణ, మోహన్‌రెడ్డి, బాల పోచయ్య, సత్తయ్య, విష్ణు, స్వేచ్ఛరెడ్డి, వినోద్, రాజు, సాయి, రజనీకాంత్, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాయిందంపల్లి పాఠశాలను సందర్శించిన డీఈఓ

**అల్లాదుర్గం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** విద్యారంగాన్ని పటిష్టపరిచేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని మెదక్ డీఈఓ రమేష్ పేర్కొన్నారు. బుధవారం నాడు అల్లాదుర్గం మండలం కాయిందపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాను అందిస్తున్నారని, ప్రైవేటు పాఠశాలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న విద్యా భోధన గురించి విద్యార్థులతో అడిగితెలుసుకున్నారు. డీఈఓ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధాలు ఇవ్వడంతో విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో ఇటీవల నిర్వహించిన మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను సైతం ఆయన పర్యవేక్షించారు. పాఠశాల అభివృద్ధికోసం కృషిచేస్తున్న సర్పంచ్ బేతయ్య ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి సుభాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుల రంజా నాయక్, ఉపాధ్యాయులు శేఖర్, బలరాజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో భారత్ జోడో యాత్రకు రూట్ మ్యాప్ పరిశీలన

**అల్లాదుర్గం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం గడిపెద్ద 161వ జాతీయ రహదారి పక్కన జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ జోడో యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను ఏఐసీసీ ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్, మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ, మాజీ మంత్రులు గీతారెడ్డి, షబ్బీర్ అలీ, మాజీ జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, డీసీసీ అధ్యక్షులు నిర్మలజగ్గారెడ్డి, పట్లోళ్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ ప్రముఖులు, మండల కాంగ్రెస్ నాయకులు విఠల్‌రెడ్డి, సదానందం, శేషారెడ్డి తోపాటు ఆయా మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పరామర్శ

**మెదక్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

నర్సాపూర్ మండలంలోని పలు బాధిత కుటుంబాలను బుదవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పరామర్శించారు. నర్సాపూర్ మండల పరిదిలోని తుజాల్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కల్లూరి ఆంజనేయులు భార్య అనారోగ్య కారణాల వల్ల మరణించినందున వారి కుటుంభ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అదేవిదంగా మండల పరిదిలోని జక్కపల్లి గ్రామానికి చెందిన గడ్డి నర్సింగరావు మృతి చెందినందున వారి కుటుంబాన్ని ఆమె పరామర్శించి ఓదార్చారు ఈ ఇరువురి కుటుంబాలో విషాదం నెల కొన్నందున వారికుటుంబాలకు ధైర్యం చెప్పి వారి మృతి పట్ల సునీతాలక్ష్మారెడ్డి తమ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే

**సంగారెడ్డి,అక్టోబర్ 19 ప్రభాతవార్త:** ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని తిమ్మాపూర్‌కు చెందిన దేవి సింగ్‌కు, కొండాపూర్ గ్రామానికి చెందిన రమేష్‌కు, ఖేడ్ పట్టణా నికి చెందిన హరితకు, కమలపూర్‌కు చెందిన శ్రీదేవికి, చల్లగిద్దా తండాకు చెందిన మీరాబాయితోపాటు ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. రాష్ట్ర యువ నాయకులు రోషన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రుబినా నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్, కౌన్సిలర్లు స్వప్న అభిషేక్ శెట్కార్,రామకృష్ణ, నర్సింలు ఎంపీటీసీ నారాయణనాయక్ పాల్గొన్నారు.

**ఎల్ఓసీ అందజేత:** నిజాంపేట మండలంలోని నాగధర్‌కి చెందిన రజీతకు ఆసుపత్రి అత్యవసర ఖర్చుల నిమిత్తం సీఎం. సహాయ నిధి కింద మంజూరైన రూ.1,50000ల ఎల్ఓసీ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.

## ఎస్ఏ ఖాదర్‌కు డాక్టరేట్

**పటాన్‌చెరువు, అక్టోబరు 19, ప్రభాతవార్త:** చర్మ సంరక్షణ కంపెనీలు తమ వినియోగదారులతో అనుబంధాన్ని కొనసాగిస్తున్న పద్ధతులు, తెలంగాణ, భారతదేశంలో చర్మ వ్యాధి నిపుణుల అవగాహన అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన హైద్రాబాద్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని మేనేజ్‌మెంట్ విభాగం పరిశోదక విద్యార్థి ఎస్ఏ ఖాన్‌ను డాక్టరేట్ వరించిందని పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం బిజినెస్ స్కూల్-హైద్రాబాదన ప్రొఫెసర్ ఆర్ రాధిక బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఔషద రంగంలో వినియోగదారులతో కొనసాగిస్తున్న అనుబంధంపై తగినంత అవగాహన లేకపోవడం, దాని ప్రభావంపై అధ్యయనం కోసం ఈ పరిశోధనను లక్షించామన్నారు. ఔషద పరిశ్రమ వినియోగదారులతో సంబంధాల నిర్వహణపై విశ్లేషణ, వాటి అమలు తీరును మెరుగుపర్చడానికి తగు సూచనలు చేసినట్లు తెలియచేశారు. ఎస్ఏ ఖాన్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డ ఈ పట్టాకు అర్హత సాదించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైద్రాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం బిజినెస్ స్కూల్-హైద్రాబాదన డైరెక్టర్ కరుణాకర్ బి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది ఎస్ఏ ఖాన్‌ను అభినందించారు.

## కమాల్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం

**ఝరాసంగం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని కమాల్‌పల్లిలో బుదవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. హైద్రాబాద్‌లోని నెక్స్ జెన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి చేరుకున్న ప్రజలను వైద్యులు ప్రియాంక, రూపలు తమ వైద్య సిబ్బందితో కలిపి వైద్య పరీక్షలు చేసి తగు సలహాలు అందచేశారు. బిపి, డయాబెటిక్ రోగులకు ఉచితంగా మందులను పంపిణి చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంపూర్ణ బాయిపాటిల్, ఉప సర్పంచ్ మోహన్, ఎంపిటిసి సభ్యులు మారుతీరావుపాటిల్, నాయకులు శివశంకర్ పాటిల్, రాజు, బొడ్డు శంకర్, ధన్నారం సంజీవులు, ఎఎన్ఎం లలిత, భారతి, అంగన్‌వాడి టీచర్ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### ప్రిన్సిపాల్ రవీందర్




సమావేశంలో మాట్లాడుతున్న రవిందర్

**మెదక్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ పేర్కొన్నారు. బుధవారం ప్రిన్సిపాల్ రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఫ్రెషర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అందులో విద్యార్థినులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌లు నాగరాజు, వీరాంజనేయులు, ప్రణీత్, రాజేశ్వర్, కలింగరెడ్డి, రమాదేవి, జ్యోత్స్న, అమీనా, ఫాతీమా తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుల చుట్టు తిరిగి సమయాన్ని వృధా చేసుకోవద్దు

### మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనిత




లోక్ అదాలత్‌లో పలు కేసులను పరిష్కరించి రాజీ కుదుర్చుతున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత తదితరులు

**నర్సాపూర్,అక్టోబర్ 19.ప్రభాతవార్త:** కోర్టుల చుట్టు తిరిగి సమయాన్ని వృధా చేసుకోవదని నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనిత పేర్కొన్నారు. బుదవారం నర్సాపూర్ కోర్టులో లోక్అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించి కక్షిదారుల మధ్య రాజీ కుదిరించి పలు కేసులను కొట్టివేయడం జరిగింది. ఈసందర్భంగానర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనిత మాట్లాడుతూ చిన్నచిన్న తగాదాలకు కోర్టుల చుట్టు తిరిగి సమయాన్ని వృధా చేసుకోవద్దని పేర్కొంటు కక్షిదారులు ఒకరినొకరు రాజీ కుదుర్చుకొని రాజీ పడటమే రాజమార్గమని అన్నారు. ఈకార్యక్రమంలో పిపి రాఘ వేంద్ర, ఎజిపి సత్యనారాయణ, సిఐ షేక్‌లాల్ మధార్, ఎస్ఐ లు గంగరాజు, గౌస్, రవి, కాంతారావు, ఎక్సైజ్ ఎస్ఐ అరుణ ,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి వర్ధంతి

**మెదక్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిలుముల విఠల్‌రెడ్డి 11వ వర్ధంతిని బుధవారం నర్సాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్,( సిహెచ్ విఠల్‌రెడ్డి కూతురు) కవిత, నిరంజన్‌రెడ్డి, విమల,(మనుమరాలు) మండల సిపిఐ మండల కార్యదర్శి జాజాల దుర్గయ్య, మల్లీశ్వరి, నర్సమ్మ, దుర్గయ్య తదితరుల కలిసి నర్సాపూర్‌లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గల స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే చిలుముల విఠల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు సిపిఐ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.